# మధుబాబు



# వెన్నెల మడుగు

# వెన్నెల మడుగు

రచన

మధుబాబు

*© Author*
*© Madhu Baabu*

*This digital book is published by -*

[కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.]

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి

*All rights reserved.*

*No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.*

# వెన్నెల మడుగు

చాలా కాలం క్రితం ప్రవాళ దేశాన్ని కీర్తిసేనుడు అనే రాజు పరిపాలిస్తూ వుండేవాడు.

ప్రవాళ దేశం ద్వతి, మరుద్వతి అనే రెండు నదుల నడిమి భాగంలో ఉండేది.

ఆ రెండు నదులు జీవనదులు కావటంతో ఎప్పుడు చూసినా వాటిలో నీరు పుష్కలంగా ఉండేది.

ఆ కారణంగా ప్రవాళదేశంలోని పంటపొలాల్లో పంటలు చాలా అధికంగా పండుతూ వుండేవి. పన్నుల రూపంలో కోశాగారానికి అమితమైన ధనం వచ్చి చేరుతూ వుండేది.

ఆ ధనాన్ని తన కోసం కాకుండా ప్రజల కోసమే ఉపయోగించేవాడు కీర్తిసేనుడు. రహదారుల్ని వేయించటం, ఆలయాలు

నిర్మించడం, పాఠశాలల్ని పెట్టించడం, వైద్యశాలల్ని ఏర్పాటు చేయడం మొదలయిన ప్రజాహిత కార్యాలను ఎన్నింటినో చేస్తూ వుండేవాడు. అందువల్ల ప్రజలు అతన్ని ఎంతగానో అభిమానించేవారు.

అలా సుఖసంతోషాలతో తులతూగుతున్న ప్రవాళ దేశాన్ని జయించి తమ రాజ్యాలలో కలుపుకోవటానికి చుట్టుపట్ల వున్న రాజులు ఎందరెందరో ఎన్నో విధాలుగా ప్రయత్నాలు చేస్తుండేవారు.

అయితే కీర్తిసేనుడు స్వతహాగా మహావీరుడు కావటంచేత, అతని సైనికులు అత్యంత విశ్వాసపాత్రులు అవటం వలన ఎవరు ఎన్ని విధాలుగా ప్రయత్నించినా ఆ రాజ్యాన్ని లొంగతీసుకోలేకపోయారు.

అటువంటి వారిలో మరుద్వతి నదికి ఆవలి ప్రక్కన వున్న పాంచాలరాజు వీరవర్మ మొదటివాడు. సైనికబలంతో కీర్తిసేనుని జయించటం అసాధ్యమని తెలిసిన తర్వాత కూడా అతను తన ఆశను అణుచుకోలేదు. అదేపనిగా ఆలోచించి శఠగోపుడనే కాపాలికుడిని ప్రవాళ రాజ్యంలోకి పంపించాడు.

వంటినిండా బూడిద పూసుకొని, ఒక మానవ కపాలాన్ని చేతిలో పట్టుకొని మంత్ర తంత్రాలు తెలిసినవాడి మాదిరిగా, అట్టహాసంగా కీర్తిసేనుడి దగ్గరికి పోయాడు ఆ శఠగోపుడు.

నాలుగు పదుల వయసు దాటిపోతున్నా, అప్పటివరకు కీర్తిసేనుడికి సంతానం కలగలేదు. తన తరువాత తన సింహాసనాన్ని ఎక్కే వారసుడి కోసం ఎంతగానో తపించిపోతున్నాడు.

అతను అనుకోని విధంగా తన ఇంటికి వచ్చిన శరగోపుడిని చూసి ఎంతో సంతోషించాడు. అతనికి మర్యాదలు చేశాడు.

"నీ మనసులోని బాధను మాయాశక్తుల సహాయంతో తెల్సుకున్నాను. నీకు సహాయ చేయటానికి వచ్చాను" అంటూ అతన్ని ఆశీర్వదించాడు శరగోపుడు.

కీర్తిసేన మహారాజు మరింత సంతోషించాడు. తనకు సంతానం కావాలంటే ఏం చేయాలో తెలియచేయమని అతన్ని వేడుకున్నాడు.

"నీ రాజ్యానికి ఉత్తర దిశలో దిరిశెన వృక్షాలతో నిండిన మహారణ్యం ఒకటి వున్నది. అవునా?" అని అడిగాడు శరగోపుడు.

అవునని తల వూపాడు కీర్తిసేన మహారాజు.

"ఆ అరణ్యంలో అపరాజితా దేవి ఆలయం ఒకటి వున్నది. నీవు ఒంటరిగా అక్కడికి పోయి ఆ మహాశక్తిని ప్రసన్నం చేసుకోగలిగితే తప్పకుండా నీకు సంతానం కలుగుతుంది" అని చెప్పాడు శఠగోపుడు.

అందుకు వెంటనే అంగీకరించి ధన కనక వస్తు వాహనాలతో శఠగోపుడిని సత్కరించాడు కీర్తిసేన మహారాజు.

ఒక మంచిరోజున తన రాజ్యాన్ని మంత్రులకు అప్పచెప్పి, వంటరిగా శఠగోపుడు చెప్పిన అరణ్యంలోకి బయలుదేరాడు.

అతడు వంటరిగా పోవటం అతని మంత్రులకు ఇష్టం లేకపోయింది.

కనీసం ఒకరు ఇద్దరు అంగరక్షకులనైనా వెంట పెట్టుకు పొమ్మని వారందరూ ఎంతగానో వేడుకున్నారు.

"అపూర్వ శక్తులు కలిగివుండే దేవతల వద్దకు సామాన్యుడి మాదిరిగా ఒంటరిగానే పోవాలి. మంది మార్బలంతో వెళ్లకూడదు. మీరు నా గురించి దిగులు చెందకుండా, రాజ్యాన్ని జాగ్రత్తగా చూసుకోండి" అని వారికి నచ్చచెప్పాడు కీర్తిసేనుడు.

రెండు పగళ్ళు, మూడురాత్రులు గడిచిన తరువాత, అతనికి శఠగోపుడు చెప్పిన దిరిశెన వనం కనిపించింది.

దట్టంగా ఎదిగి వున్న ముళ్లపొదల మధ్యలో దారిచేసుకుంటూ పోతున్న కీర్తిసేనుడికి అరణ్యంలో కట్టెలు కొట్టుకునేందుకువెళ్ళి వస్తున్న కొంతమంది గ్రామస్థులు ఎదురయ్యారు.

మహారాజు పదవిని సూచించే మణికిరీటాన్ని, ఆభరణాలను వదలి, సామాన్యుడి

మాదిరిగా పయనమైనందువల్ల, అతన్ని గుర్తుపట్టలేక పోయారు ఆ గ్రామస్థులు.

"నువ్వు ఎవరివోగాని, వట్టి అమాయకుడి మాదిరిగా వున్నావు. చీకటి పడిన వెంటనే ఈ అరణ్యంలో యక్ష రాక్షసులు ప్రత్యక్షం అవుతారు.... నరమానవుడు ఎవరయినా కనిపిస్తే విరుచుకు తింటారు. ప్రాణాల మీద ఆశ వుంటే వెంటనే వెనక్కి వెళ్ళిపో ...." అని అతనికి చెప్పారు.

అరణ్యాలలో చీకటి పడిన తరువాత సంచారం చేసే క్రూరమృగాలను చూసి యక్ష రాక్షసులుగా వాళ్ళు భ్రమపడుతూ వుంటారని అనుకున్నాడు కీర్తిసేన మహారాజు.

వారి మాటలకు తనలో తాను నవ్వుకుంటూ, సూటిగా ముందుకే పోయాడు.

చీకటి పడుతున్న సమయంలో ఒక పెద్ద మర్రిచెట్టును చూసి దాని కొమ్మల్లోకి ఎక్కి కూర్చున్నాడు.

కొంతసేపటికి గుండెలు జలదరించేటట్లు గర్జిస్తూ, ఆ చెట్టు దగ్గరకు వచ్చాయి నాలుగు సింహాలు. చెట్టు మీద వున్న కీర్తిసేనుని చూసి ఆ చెట్టు క్రిందే కూర్చున్నాయి.

నిద్ర ముంచుకు వచ్చినప్పుడు, అతను పట్టు తప్పి కొమ్మల్లో నుంచి జారి క్రిందపడిపోతాడని, అప్పుడు హాయిగా అతన్ని ఆరగించవచ్చని వాటి ఆశ.

ఆ సంగతి కీర్తిసేనుడికి తెలుసు. నిద్రమత్తులో తను కొమ్మల్లో నుండి జారి కిందపడిపోకుండా, వెంటనే జాగ్రత్తలు తీసుకున్నాడు. తన తలపాగాను తీసి ఒక

లావుపాటి కొమ్మకు తనకు తను గట్టిగా కట్టుకున్నాడు.

అర్ధరాత్రి సమయం గడిచిపోయిన తరువాత కూడా అతను చెట్టుమీద నుంచి క్రింద పడకపోవటంతో సింహాలకు నిరాశ కలిగింది. అతని నిద్ర చెడిపోయేటట్లు భీకరంగా గర్జిస్తూ అక్కడినుంచి మరెక్కడికో వెళ్ళిపోయాయి అవి.

సింహాలు వెళ్ళిపోయిన తరువాత మరికొద్ది సేపటికి ఒక భయంకరమైన కొండచిలువ ఆ చెట్టు క్రిందకి వచ్చింది.

చెట్టుమీద కీర్తిసేనుడిని చూసిన వెంటనే దాని నోరు ఊరింది.

పొడవుగా వుండే నాలుకల్ని వేగంగా కదిలిస్తూ, అది చెట్టు ఎక్కటం మొదలుపెట్టింది.

చెట్టు మీద నుంచి కిందపడిపోకుండా తనను రక్షిస్తున్న తలపాగను వెంటనే వూడతీసి

తన వరలో వున్న కత్తిని బయటికి లాగాడు కీర్తిసేనుడు.

నాలుకల్ని కదుపుతూ తన సమీపంలోకి వచ్చిన కొండచిలువ తలమీద బలంగా కొట్టాడు.

ఆ ఒక్క దెబ్బకే సగం వరకు తెగిపోయింది కొండచిలువ తల.... బాకాలు వూదినట్లు వికృతమయిన శబ్దాలు చేస్తూ చెట్టుమీద నుండి క్రిందకి పడిపోయింది అది....

సగం వరకు తెగిపోయిన తలతో అలాగే అతి కష్టంమీద ఆ చెట్టుకు దూరంగా వెళ్ళిపోయింది.

వరలోనుంచి బయటికి తీసిన కత్తిని అలాగే చేతిలో పట్టుకొని తెల్లవారేవరకు మెలకువగా వున్నాడు కీర్తిసేనుడు. తెల్లవారగానే చెట్టు దిగి తన ప్రయాణాన్ని మొదలుపెట్టాడు.

కొద్ది దూరం నడచిన తరువాత అతనికి ఒక చిన్న సెలయేరు కనిపించింది.

అందులో దిగి స్నానంచేసి, ఆ సెలయేటి వడ్డున కనిపించిన ఫలవృక్షాల దగ్గరకు పోయాడు.

మిగలపండి నేలకు రాలటానికి సిద్ధంగా వున్న ఫలాలతో ఆకలిని తీర్చుకొని, మళ్ళీ ముందుకు సాగాడు.

సాయంకాలం అవుతూ వుండగా, ఒక చిన్న కొండగుట్ట మీద వున్న ఆలయం అతనికి కనిపించింది.

ఎన్నో సంవత్సరాల క్రితం కట్టబడినట్లు, ఆలన పాలన చూసేవారు ఎవరూ లేనట్లు శిథిలం అయి వున్నది ఆ ఆలయం.

చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగి వున్నాయి.

ఆలయం లోపలి భాగంలో వున్న ఒక అమ్మవారి విగ్రహం చూసి, తను ప్రార్థించవలసిన

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=626**